నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023
BHADRADRI KOTHAGUDEM
పేజీలు : 12
PAGES



మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్, పక్కన ఎంపీలు మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే హరిప్రియ

## ఇల్లెందు గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా

- మరోసారి ఎమ్మెల్యేగా హరిప్రియ గెలుపు ఖాయం
- 1న సీఎం సభను విజయవంతం చేయాలి..
- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్

8

మధ్య పేజీల్లో..

# పూల పండుగొచ్చె..



- నేడు ఎంగిలిపూల బతుకమ్మ
- సద్దుల బతుకమ్మ వరకు ఇక పూలజాతరే
- ప్రకృతిని పూజించే అరుదైన వేడుకలు
- గౌరమ్మకు ఆడబిడ్డల మొక్కులు
- స్వరాష్ట్రం వచ్చాకే ప్రకృతి పండుగకు పెరిగిన ఆదరణ
- ఉమ్మడి ఖమ్మంలో సందడే సందడి



'ఒక పువ్వు ఒక నవ్వు ఉయ్యాలలూగేనా.. ఊరంత జాతరయ్యి సంబూరమాడేనా.. గుండెల్లో తలపులు గువ్వల్లే ఎగిరేనా.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు భూముల్లో ఉయ్యాలో బతుకమ్మ పుట్టింది ఉయ్యాలో..' అని ఓ వాగ్గేయకారుడు బతుకమ్మ పండుగ సంబురాన్ని ఎలుగెత్తి చాటాడు.. తెలంగాణ అంటే గుర్తొచ్చే ఏకైక పండుగ బతుకమ్మ.. ఇది ఆడబిడ్డలకు ఇష్టమైన పండుగ.. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పండుగ రానే వచ్చింది.. శనివారం ఎంగిలి పూల బతుకమ్మతో మొదలయ్యే వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. సంబురాలకు ఉమ్మడి జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. స్వచ్ఛమైన ప్రకృతి పండుగను ఎదలకు హత్తుకోనున్నారు.. పసిరికలూ పూలు.. చెట్టూ చేమ.. చెరువూ పొలాన్ని కొలువనున్నారు..

– భద్రాద్రి కొత్తగూడెం, (నమస్తే తెలంగాణ)/ ఖమ్మం/ ఖమ్మం రూరల్, అక్టోబర్ 13



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

## బీఆర్ఎస్‌కే ఓటు అడిగే హక్కు

- సీఎం కేసీఆర్ విజన్‌తోనే అభివృద్ధి సాధ్యమైంది..
- తొమ్మిదిన్నర ఏళ్లలో గణనీయమైన అభివృద్ధి
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలు సున్నా..

8

## అభివృద్ధి.. సంక్షేమాన్ని చూసే

# బీఆర్ఎస్‌లోకి వలసలు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ రేగా

- బీఆర్ఎస్‌ను గెలిపించండి..
- హ్యాట్రిక్‌కు అవకాశమివ్వండి
- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు
- సారపాకలో 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

8

## బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

- సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూడండి
- సేవకుడిగా వచ్చా.. సేవ చేసే భాగ్యం కలిగించండి
- బీఆర్ఎస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

8



మాట్లాడుతున్న వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది.. దీంతో యంత్రాంగం ఎలక్షన్ నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది. వచ్చే నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నది. అదే రోజు నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తయి అదే నెల 30న పోలింగ్ ప్రక్రియ జరుగనున్నది. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచే అధికారులు సిబ్బందితో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయించారు. పార్టీ జెండాలు, రాజకీయ పోస్టర్లను తొలగింపజేశారు. పొలిటికల్ వాల్ రైటింగ్స్‌పై పెయింట్ వేయించారు. కలెక్టర్ వీపీ గౌతమ్ ఇప్పటికే రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, నోడల్ అధికారులను నియమించారు. సీపీ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలపై అప్రమత్తం చేశారు. *- ఖమ్మం, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

మధ్య పేజీల్లో..

# ఎన్నికలకు సమాయత్తం

- జిల్లావ్యాప్తంగా పక్కాగా ఎన్నికల కోడ్ అమలు
- రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టుల ఏర్పాటు
- నగదు, మద్యం తరలింపు నిరంతర నిఘా
- పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్
- కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన



ముదిగొండ : సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్ (ఫైల్)